తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం, 15.08.2024 పేజీలు : 08
Follow :



# అద్భుతాల ఖిల్లా కౌలాస్ కోట

- ఔరంగజేబు ఇక్లాస్ ఖాన్, ఖూనీ ఖాన్ ఖిల్లదార్లకు అప్పగింత
- ఈ పేర్లతోనే రెండు మజీదులు
- షా జియా ఉల్ హక్ దర్గా
- కౌలాస్ కోటలోనే రామ హనుమ బాలాజీ ఆలయాలు

*కైలాస గిరిదుర్గాన్ని 12వ శతాబ్దంలో కాకతీయులు నిర్మించారు. 1323లో యువరాజు అలాఫ్ ఖాన్ (తర్వాత కాలంలో మహమ్మద్ బిన్ తుగ్లక్గా రాజయ్యాడు) ఈ కోటను జయించిన ప్రస్తావన ఉంది. ఆయన తండ్రి ఘాజీ బేగ్ తుగ్లక్ ఇటీవలే రాజ్యంలో చేరిన వరంగల్ ప్రాంతంలో తిరుగుబాట్లు అణచివేయటానికి పంపించాడు. సేనలలో కలరా వ్యాపించడంతో తొలి ప్రయత్నం సఫలం కాలేదు. మలి ప్రయత్నంలో బీదరు, కౌలాస్లను ఆ తర్వాత వరంగల్లును చేజిక్కించుకున్నాడు. బహమనీల పాలనలో కౌలాస్ కోట సరిహద్దు కోటగా, గట్టి బలగంలో రక్షింపబడుతూ ప్రముఖ పాత్ర పోషించింది.*



**బిచ్కుంద ఆగస్టు 15 (జనంసాక్షి):**
పాక్షిక ద్రావిడ శైలిలో నిర్మించిన ఈ కోట నైఋతి బాలాఘాట్ కొండల్లో వెయ్యి అడుగుల ఎత్తులో కౌలాస్‌నాలా ఒదిగిన ఒక కొండపై ఉంది. చుట్టూ దట్టమైన అడవి, క్రింద నది ఉండటంతో ఇక్కడి ప్రకృతిదృశ్యం అమెజాన్ అడవిని తలపిస్తుంది. కౌలాస్ కోటకు 57 బురుజులున్నాయి. కోట లోపల అనేక రెండు మజీదులు, ఆలయాలు, దర్గాలు ఉన్నాయి. కోట ద్వారాలపై చెక్కిన అలంకరణలు, హృద్యంగా చెక్కబడిన హిందూ దేవతాశిల్పాలు కోట యొక్క ఆకర్షణలు. కోటకు రెండు ప్రవేశాలున్నాయి. రెండింటికీ స్వాగతతోరణాలున్నాయి. వీటిపై గండభేరుండం వంటి కాకతీయ రాజచిహ్నాలను చూడవచ్చు. 1687లో ఔరంగబేజు, అబుల్ హసన్ తానీషాను ఓడించి, గోల్కొండను మొఘల్ సామ్రాజ్యంలో కలుపుకొన్నప్పుడు, కౌలాస్ కోట బాధ్యతను ఇక్లాస్ ఖాన్, ఖూనీ ఖాన్ అనే ఇద్దరు ఖిల్లాదార్లకు అప్పగించాడు. వీరిద్దరు ఇక్కడ తమ పేర్లతో పెద్ద మసీదులను కట్టించారు. అండాకారంలో ఉన్న కోటకు మూడు ప్రకారాలతో మూడంచెల రక్షణ వ్యవస్థ ఉంది. కోట బురుజులలో మల్లికా, హుస్సేన్, నవ్‌గజీ, కడీ కా బుర్జ్ ముఖ్యమైనవి. ఇక్కడి నుండి సుదూరదృశ్య వీక్షణం వీలౌతుంది. కోటలోని ఆలయాల్లో 1813లో రాణీ సోనేకువార్ బాయి కట్టించిన రాజపుతానా శైలి రామమందిరం కూడా ఉంది. కాశీ విశ్వనాథ ఆలయాన్ని పోలి రాజపుత్ర రాజులు కట్టించిన కాశీకుండ్ ఆలయంలో సహజసిద్ధమైన నీటి ఊట ఉంది. కోటలో ఇవేకాకుండా మరో మూడు (రామ, హనుమ, బాలాజీ) ఆలయాలున్నాయి. కోట వెనుక భాగంలో అష్టభుజి మాత లేదా జగదాంబ ఆలయం ఉంది. రాజపుత్ర రాజులకు యుద్ధానికి వెళ్ళేముందు ఇక్కడ ప్రార్థించేవారు. కోటలో 16-17వ శతాబ్దానికి చెందిన రెండు మసీదులు (ఇక్లాస్ ఖాన్ మసీదు, ఖూనీ ఖాన్ మసీదు), ఒక దర్గా (షా జియా-ఉల్-హఖ్ దర్గా), బెహ్లూల్ షా వలీ సమాధి మందిరం కూడా ఉన్నాయి. 20వ శతాబ్దం ప్రారంభంలో కోటలో పది

మిగతా 2లో..

# సేవే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా


**- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో , ఆగస్టు 14,(జనంసాక్షి)**
జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల పట్టణం మరియు అర్బన్ మండలానికి చెందిన 243 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 80 లక్షల 52 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ దామోదర్ రావు,మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు,ప్రజాప్రతినిదులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు భరోసా సీఎంఆర్ఎఫ్

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**
వీణవంక ఆగస్టు 14 (జనంసాక్షి)
వీణవంక బాధిత కుటుంబాలకు భరోసా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని ఆయా గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ. మామిడాలపల్లి. ఇప్పలపల్లి. చల్లూర్. కిష్టంపేట. నర్సింగాపూర్. లక్ష్మక్కపల్లి. వల్బాపూర్. కనపర్తి బేతిగల్. గ్రామాలలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ వివిధ కారణాలు వల్ల అనారోగ్యంతో చికిత్స పొందిన బాదిత కుటుంబాలకు ప్రభుత్వం అందించే సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా కొంత భరోసాగా లబ్ధిదారులకు ఉంటుందని అన్నారు . ఎమ్మెల్యే దంపతులు శాలిని కౌశిక్ రెడ్డిలు లు స్వయంగా ప్రతి ఇంటికి తిరుగుతూ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్ రావు. మాజీ ఎంపీపీ మూసి పట్ల రేణుక తిరుపతి రెడ్డి. సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి. బండ సుజాత కిషన్ రెడ్డి. సింగిల్ విండో డైరెక్టర్ మసూదన్ రెడ్డి మాజీ సర్పంచులు ఎంపీటీసీల తోపాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

**ఏఐటియుసి నాయకులు.**

**సిరిసిల్ల టౌన్, ఆగస్టు14 (జనం సాక్షి):**
మున్సిపల్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని ఏఐటీయూసీ కార్మిక భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. 11 వ పై.ఆర్.సి ప్రకారం ఏరియాస్ వేతనాలు 5 నెలలవి వెంటనే వేములవాడ, సిరిసిల్ల మున్సిపల్ కార్మికులకు అందించాలని కోరారు. సుప్రీంకోర్టు చెప్పిన విదంగా కనీస వేతనం 26 వేలు ఇస్తూ,కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ప్రమాదభిమా 25 లక్షలు , ఐడీ కార్డులు, హెల్త్ కార్డులు,ఇవ్వాలని వారాంతపు సెలవు దశల వారీగా పూర్తి రోజును సెలవుగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ. జిల్లా అధ్యక్షులు. అజ్జవేణు,నర్సింగోజిమారుతి తదితరులుపాల్గొన్నారు.






ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అధికారులకు, మా హృదయ పూర్వక
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్
గ్రామ పంచాయతీ
కార్యాలయ సిబ్బంది
బిచ్కుంద

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
సత్యనారాయణ
ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సిఐ
నగేష్
ఎస్ఐ
బిచ్కుంద

ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అధికారులకు, మా హృదయ పూర్వక
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

సురేష్ శెట్కార్
ఎంపి జహీరబాద్



ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అధికారులకు, మా హృదయ పూర్వక
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

సర్కిల్ ఇన్స్పెక్టర్ జి నరేష్
ఎస్సై మోహన్ రెడ్డి
పోలీస్ స్టేషన్
బిచ్కుంద

ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అధికారులకు, మా హృదయ పూర్వక
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

తోట లక్ష్మి కాంతారావు
ఎమ్మెల్యే జుక్కల్



ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అధికారులకు, మా హృదయ పూర్వక
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

తహసీల్దార్ సురేష్
రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవిందర్
తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది
బిచ్కుంద

ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అధికారులకు, మా హృదయ పూర్వక
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఎంపీడీఓ గోపాల్ కృష్ణ,
ఎంపీఓ అబ్బా గౌడ్
మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది
బిచ్కుంద

ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అధికారులకు, మా హృదయ పూర్వక
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

శ్రీ సద్గురు బండయ్యప్ప స్వామి
మోడల్ స్కూల్
మరియు బీఎడ్ కళాశాల
బిచ్కుంద

# నెహ్రూ స్వార్థ రాజకీయాల వల్లే నాడు దేశం రెండు ముక్కలైంది

అరుణతార



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)నెహ్రూ స్వార్థ రాజకీయాల వల్లే నాడు దేశం రెండు ముక్కలైందని,దేశ విభజన సమయంలో లక్షలాది హిందువులు ఊచకోతకు గురయ్యారని కాంగ్రెస్ విభజన రాజకీయాలు దేశానికి ప్రమాదకరమని,బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను బీజేపీ ఖండిస్తుందని,బిజేపి జిల్లా అధ్యక్షురాలు అరుణ తార అన్నారు.బిజేపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కార్యాలయంలో బుధవారం దేశ విభజన గాయాల స్మారక దినం కార్యక్రమం అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార మాట్లాడుతూ నెహ్రూ స్వార్థ రాజకీయాల వల్లే నాడు దేశం రెండు ముక్కలైందనీ తాను ప్రధాని కావడం కోసమే దేశ విభజనకు అంగీకారం తెలిపాడని అన్నారు. దేశ విభజన సమయంలో లక్షలాది హిందువులు ఊచకోతకు గురయ్యారని ఆ గాయాలను నేటికీ భారతదేశం మరవలేదని అన్నారు. అందుకే నిన్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ విభజన గాయల స్మారక దినం గా ఆగస్టు 14 రోజున అప్పుడు ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించాలని సూచించారు. కాంగ్రెస్ విభజన రాజకీయాలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను బీజేపీ ముక్త కంఠం తో ఖండిస్తుందని అన్నారు. హిందు వులకు మద్దతుగా సి ఏ ఏ చట్టాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని గుర్తు చేశారు.కార్యక్రమం అనంతరం నాడు విభజన సందర్భంగా చనిపోయిన వారికి నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వీపుల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, కౌన్సిలర్ శ్రీనివాస్, నరేందర్, నాయకులు సంతోష్ రెడ్డి, వెంకట్, వేణు, సంధ్య, అనిత, నరేష్, రఘు, రజినీకాంత్, రవీందర్, గంగాధర్, గోవర్ధన్, విజయ్, రాజగోపాల్, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడివో కార్యాలయం ఎదుట కైరిగూడెం వాసుల నిరసన

## లంచం తీసుకున్న కార్యదర్శి ని సస్పెండ్ చేయాలి



**రాయికల్ ఆగస్టు14(జనం సాక్షి):**రాయికల్ మండలంలోని కైరీగూడెం గ్రామ పంచాయితి కార్యదర్శి పై గ్రామస్తులు ఎంపిడివో కు పిర్యాదు చేశారు. భీంరెడ్డి అనే వ్యక్తి ఇల్లు కు ఇంటి నెంబర్ ఇచ్చి రిజిష్ట్రేషన్ చేపించుటకు పంచాయితీ కార్యదర్శి ముప్పయి వెయ్యిల రూపాయలు లంచం తీసుకున్నారు. అని రిజిష్ట్రేషన్ చేపించలేదు ఇదేం అని అడుగగా ఎం చేసుకుంటావో చేసుకొమ్మని పైసలు తిరిగి ఇవ్వను అని బెదిరింపులకు గురిచేస్తున్నారు,అని పెన్షన్ కు ,ఇస్తే 200 ఉపాధి హామీ కూలి ఇప్పించాలంటే 500 రూపాయలు తికుంటున్నారని మౌఖికంగా అధికారుల దృష్టికి తీసుపోయారు అట్టి కార్యదర్శిని సస్పెండ్ చేసి మా డబ్బులు మాకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

# సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)** కామారెడ్డి పట్టణంలో స్ఫూర్తి ఒకేషనల్ జూని యర్ కళాశాల విద్యాల యం నందు కళాబృందం బుధవారం ప్రోగ్రాం నిర్వ హించారు. కార్యక్రమానికి కామారెడ్డి సీఐ చంద్రశేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ షీ టీం, హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ గురించి, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా నిర్మూ లన మరియు డ్రగ్స్, మత్తు పదార్థాలు గురించి మాట్లాడి అవగాహన కల్పించారు. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1 9 3 0 కు కాల్ చేసి వినియోగించుకోవాలని చెబుతూ, అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 108, 1930, 181 లకు సమాచారం ఇవ్వాలన్నారు.ఇట్టి కార్యక్రమానికి,కళాబృందం సభ్యుడు సిబ్బంది మరియు షీ టీం సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ వర్క్స్ విభాగం పచ్చదనం స్వచ్ఛతనం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)**వాటర్ సప్లై వద్ద మున్సిపల్ కమిషనర్ సుజాత ఆధ్వర్యంలో స్వచ్ఛత క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం జరిగింది మున్సిపల్ కమిషనర్ సుజాత మాట్లాడుతూ బుధవారం వాటర్ వర్క్స్ విభాగంలో చెట్లపొదులు పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. అలాగే కామరెడ్డి పట్టణ ప్రజలు పురప్రముఖులు వర్షాకాలంలో మున్సిపల్ వారి సిబ్బందికి సహకరించాలని ఇండ్ల ముందు ఉన్న తొట్టిలలో గాని నల్ల గుంతల్లో నీటిని నిల్వ ఉంచొద్దని దీనివలన వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు కలరా డెంగ్యూ మలేరియా అంటు వ్యాధులు నట్ట వ్యాధులు రాకుండా ఉండాలంటే నీటిని మన ఇంటి శుభ్రతను ఉంచుకోవాలని కామారెడ్డి ప్రజలకు సూచించారు.అందరూ ఆరోగ్యంగా ఉండాలని దానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# గోదావరిఖని బస్సు పునరుద్ధరించాలి

## తాజా మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతరాణి బాలాజి

**ముత్తారం (జనంసాక్షి)** గోదావరిఖని డిపో బస్సు అడవి శ్రీరాంపూర్ నుండి గోదావరిఖని వెళ్లే బస్సు గత కొన్ని రోజుల నుంచి అనుకొని కారణాలవల్ల గ్రామం నుండి రాకపోకలు ఆగిపోవడంతో వానికి ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. గ్రామ ప్రజలు విద్యార్థులు ప్రయాణికులు పడుతున్న బాధలను ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడవి శ్రీరాంపూర్ మాజీ తాజా ఎంపీటీసీ దొడ్డ బాలాజీ గీతారాణి దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే మన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా వారు స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు అడవి శ్రీరాంపూర్ బస్సు గతంలో నడిచిన విధంగా బస్సు రవాణా నడపాలని ఆదేశించడంతో బుదవారం నుండి గతంలో ఏ సమయాల్లో బస్సురవాణా జరిగిందో మళ్ళీ యధావిధిగా బస్సు నడుస్తుంది ఎంపీటీసీ దొడ్డ గీత రాణి బాలాజి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అడవి శ్రీరాంపూర్ నుండి ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ చేసిన సందర్భంగా గ్రామ పక్షాన తరపున నాయకుల కార్యకర్తల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు రావు :జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)**పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు రావని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లక్ష్మీరా వుపల్లి లో బుధవారం కలెక్టర్ పర్యటి ంచారు. ఇటీవల డెంగీ పాజిటివ్ వచ్చి కోలుకున్న బాధితుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. డెంగీ జ్వరం రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు. ఇండ్ల ముందున్న డ్రమ్ములలో ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచరాదని సూచించారు. మురుగు కాలువలు శుభ్రంగా ఉంచాలని, ఫాగింగ్ చేయించాలని పంచాయతీ కార్యదర్శి విజయను ఆదేశిం చారు. పరిసరాల పరిశుభ్రత పై గ్రామీణులకు అవగాహన కల్పిం చాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. పరిసరాల్లో వర్షపు నీరు నీలువకుండా చూడాలన్నారు. వర్షం నీరు నిలువ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెందుతాయని చెప్పారు. అనంతరం పి హెచ్ సి ని సందర్శించారు రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించా లని, జిల్లా కలెక్టర్ సూచిం చారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సే వలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశి ష్ సాంగ్వాన్ అన్నారు. మాచారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని హాజరు పట్టికను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆదర్శ్ ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఎలాంటి రోగాలు వచ్చిన బాధితులు ఉన్నారని అరా తీశారు. జ్వరం, వాంతులు, విరచనాలు ఉన్న బాధితులు ఉన్నారని వైద్యాధికారి తెలిపారు. రక్త పరీక్షల, ఇన్ పేషెంట్, మందుల, ఆపరేషన్ థియేటర్ గదులను పరిశీలించారు. అందుతున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఉద్యోగులు ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి చంద్రశేఖర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, డిపిఓ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

# విదేశీ పర్యటన ముగించుకుని

## వచ్చిన మంత్రికి ఘనస్వాగతం

**యైటీంక్లయిన్ కాలని ఆగస్టు 14 (జనంసాక్షి) :** విదేశీ పర్యటన ముగించుకొని బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి శంషాబాద్ విమానాశ్రయంలో పలువురు కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు, కొత్తగా పరిశ్రమలు తీసుకువచ్చి ఇక్కడి యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటనను విజయవంతంగా ముగించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తిరిగి హైదరాబాద్ చేరుకున్నారని అన్నారు. పది రోజుల పాటు సాగిన పర్యటన పూర్తి చేసుకుని హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా విమానాశ్రయంలో వెంకట్రావుపల్లి గ్రామ మాజీ ఎమ్‌పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్‌బాబుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ

## చేసిన బీజేపీ శ్రేణులు



**యైటీంక్లయిన్ కాలని ఆగస్టు 14 (జనంసాక్షి) :** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు 8వ కాలనీ లో బీజేపీ నాయకులు బుధవారం వ్యాపార వాణిజ్య సముదాయాల్లో, శిర్కే బస్ స్టాప్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు నినాదాలు చేస్తూ జాతీయ జెండాలను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి ఇంటికి జాతీయ జెండాను పెట్టాలని కేంద్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. స్వాతంత్ర్యానికి జరిపిన ప్రయాణం చాలా సుధీర్ఘమైందని, ఒక స్వతంత్ర భారతాన్ని కలగన్న ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పట్టుదలతో ఒక తాటి మీదకి వచ్చి మహాత్మాగాంధీ హింసారహిత నిరసన నుండి భగత్‌సింగ్ నిప్పు కనికలు చిందే తిరుగుబాటు వరకు ప్రతి ఒక్కరు దేశ కాంక్ష స్ఫూర్తికి తోడ్పడ్డారని అన్నారు. భావితరాలు స్వేచ్ఛ గాలి పీల్చేందుకు, ప్రాణాలు సైతం అర్పించేందుకు సిద్దంగా ఉన్న యువకులు, యువతుల జ్ఞాపకాలు మనల్ని ఉద్వేగభరితులుగా మారుస్తాయన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం కృతజ్ఞతా భావాన్ని కూడా మేల్కొలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మూకిరి రాజు, ఆకుల శశికుమార్, దాసరి శ్రీనివాస్, మారే అంకం కుమార్, మండ సాయి ప్రణీత్, హరీష్, నారిలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మం డలంలోని పదిర, హరిదా స్నగర్, వెంకటాపూర్, అల్మాస్‌పూర్ గ్రా మాలలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ 75వేల రూపాయల చెక్కు లను పంపిణి చేసినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య తెలిపారు. దొమ్మా టి నర్సయ్య మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కింద పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని, పేద ప్రజలదరికి పథకం ద్వారా సహాయమందించడం జరుగుతుందన్నారు. స్పెషల్ అభివృద్ధి కోసం మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. 15 ఆగస్టు గురువారం రోజున ముఖ్యమంత్రి మూడవ దశ రైతు రుణమాఫీని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలలో రైతులతో కలిసి సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సాహేబ్, ఉమ్మడి మండలాల యాదవ సంఘ అధ్యక్షులు మేండె శ్రీనివాస్ యాదవ్, నాయ కులు గుండాటి రాంరెడ్డి, చెన్ని బాబు, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేష్, వంగ మల్లారెడ్డి, గంగయ్య, పర్శురాములు, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, దేవయ్య, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి స్కైలాబ్ బాబు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)**ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని,ఎస్సీ ఎస్టీలలో క్రిమిలేయర్ రాజ్యాంగ విరుద్ధమనికేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు అన్నారు.నూటికి ఎనభై శాతం పెరిగిన ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల మెజారిటీ ప్రజలకు సరైన విద్య ఉపాధి అవకాశాలు అందటం లేదని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయగలిగితేనే రాజ్యాంగబద్ధంగా సామాజిక న్యాయం దక్కుతుందని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపుని చ్చారు. బుధ వారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు కే రాజనర్సు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాన ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకి అమ్మేసిందన్నారు. రోజురోజుకీ ప్రైవేటు రంగం పెరుగుతుందని, అందులో అట్టడుగు ప్రజలకు రిజర్వేషన్ లేకపోవడం వల్ల విద్యా ఉపాధి ఆశించినంతగా అందడం లేదన్నారు. ప్రైవేట్ రంగం పెరుగుదల వల్ల సామాజిక న్యాయం సమాధి చేయబడుతుందన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టాల న్నారు. దళిత గిరిజన బలహీన వర్గాల పట్ల బిజెపికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే బిల్ పెట్టాలన్నారు. కులగణన చేపట్టకుండా బిజె పి అడ్డుకుంటుందన్నారు. దేశవ్యాప్తంగా దళితులు 20% ఉండగా కేంద్ర బడ్జెట్‌లో మాత్రం 11% నిధులు కేటాయించి అందులో కేవలం 3.2 శాతం మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు. రాజ్యసభ లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులలో ఎందుకు రిజర్వేషన్లు అమలు చేయట్లేదని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ సందర్భంగా ఎస్సీ ఎస్టీలకు క్రిమిలేయర్ పెట్టాలని ఆ సందర్భంగా వాదించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. దళితులలో ఒకరో ఇద్దరో సంపన్న వర్గం పెరిగితే వారి రిజర్వేషన్లు రద్దు చేయాలంటూ చర్చించడం సరికాదన్నారు. క్రిమిలేయర్ విధానాన్ని దళితులు సమైక్యంగా అడ్డుకుంటారని చెప్పారు. ఆగస్టు 27న కామారెడ్డిలో పూలే అంబేద్కర్ ఆలోచనలు సామాజిక న్యాయం అనే అంశంపై జిల్లా స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు వెంకట్ గౌడ్, కెవిపిఎస్ జిల్లా నాయకులు నరసింహ, ప్రభు, రతన్ మోహన్ స్వామి, మహబూబ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



**బోధన్, ఆగస్టు 14 ( జనంసాక్షి ) :** గత నెల రోజుల నుండి కురుస్తున్న వర్షాల మూలంగా సాలురా నుండి బోధన్ వెళ్లే రహదారి నాగన్ పల్లి బ్రిడ్జి వద్ద రోడ్డు పై గుంతలు ఏర్పడి ఈ రహదారి గుండా వెళ్లే వాహనాలు కార్లు, ఆటోలు మరియు ద్విచక్ర వాహనదారులకు ఈ గుంతల మూలంగా తీవ్రమైనా ఇబ్బందులు మరియు కష్టాలను మన శాసనసభ్యులు, పెద్దలు గౌ,, శ్రీ సుదర్శన్ రెడ్డి గారి దృష్టికీ తీసుకెళ్లగా వారు ఇట్టి రోడ్డు పై ఏర్పడిన గుంతలను, వాహనదారులు పడుతున్న కష్టాలను నిన్న ఉదయం స్వయంగా పరిశీలించి వేంటనే అధికారులను మందలించి వేంటనే రోడ్డు పై ఏర్పడిన గుంతలను వేంటనే పూడ్చివేయించడం జరిగింది. అలాగే కొత్త బ్రిడ్జి పని పూర్తి అయిన వెంటనే ఇట్టి పాత సర్వీస్ రోడ్డును కూడా వెంటనే కొత్తగా తారు రోడ్డు వేయాలని సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించడం జరిగింది. కావున ఇట్టి సాలురా %శీ% బోధన్ రోడ్డు విషయంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తీర్చే విషయం లో గౌరవ శాసనసభ్యులు తీసుకుంటున్న తగు చర్యలను హర్షిస్తూ మండల కాంగ్రెస్ నాయకులు మరియు ప్రజలు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాలూర మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంధర్న రవి, సీనియర్ మండల కాంగ్రెస్ నాయకులు అల్లే రమేష్, నాగన్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రావు, బీహారీ తదితరులు పాల్గొన్నారు.

# బందు కోసం హిందూ సంఘాలకు మద్దతిస్తాం

## ముస్లిం మైనార్టీ యువకులు



**సుల్తానాబాద్,ఆగస్టు 14(జనంసాక్షి) :** ఈనెల 16న జరగనున్న సుల్తానాబాద్ బంద్ పిలుపులో హిందూ సంఘాలకు మద్దతుగా ముస్లిం మైనార్టీ యువకులమైన మేము సంపూర్ణ మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. బుధవారం బంగ్లాదేశ్లో జరుగుతున్న హిందువులపై దాడి హిందూ దేవాలయాలపై జరిగిన అల్లరి మూక దాడులను ఖండిస్తూ ఈనెల 16న సుల్తానాబాద్ బంద్కు పిలుపునివ్వడంతో బి ఆర్ఎస్,మండల ఇంచార్జ రఫిక్ తో పాటు ముస్లిం యువకులు అఖిల్ యూసుఫ్ అలీ గోరే ఫారుక్ రఫీక్ అక్బర్ ఆసిఫ్ షారుక్ తదితరులు బందులో పాల్గొని విజయవంతం చేస్తామని పేర్కొన్నారు.

## కుటుంబ సమేతంగా వన భోజనాలు సంతోషదాయకం



**ముస్తాబాద ఆగస్టు 14 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య కుల సంఘ సభ్యులు అందరూ కలిసి కుటుంబ సమేతంగా శ్రావణ మాసంలో పెద్దమ్మ పోచమ్మ మైసమ్మ దేవాలయం వద్దకు వనభోజనాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకుని అందరం కలిసి ఒకే చోట భోజనం చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని వారన్నారు సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రావణమాసంలో వనభోజనాలకు వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని గ్రామంలో పాడి పంటలు ధనధాన్యాలను చల్లగా చూడాలని అమ్మవారిని కోరుతూ మహిళలు ఆటపాటలతో నృత్యాలు చేస్తూ ఆనంద ఉత్సవాలను పంచుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు కూర బిక్షపతి శ్రీనివాస్ బొందుగుల రాజు గందె రమేష్ విజయ్ కుమార్ కూర సంతోష్ కూర నగేష్ పప్పుల శ్రీకాంత్ ఉప్పల చంద్రం గందే చంద్రం ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# సమన్వయంతో ప్రజా సమస్య లు పరిష్కారం చేయాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ప్రకాష్ రావు



**సుల్తానాబాద్,ఆగస్టు 14(జనంసాక్షి) :** అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వ యంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మినుపాల ప్రకాష్ రావు సూచించారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో కార్యదర్శుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రకాష్ రావు మాట్లాడారు. గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలిచేది కేవలం కార్యదర్శులేనని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించాల్సింది సంబంధిత అధికారులేనని అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ప్రకాష్ రావు అన్నారు. గత కొంతకాలంగా కార్యదర్శులు సుల్తానాబాద్ మండలంలో అనేక సేవలు చేసి ఆదర్శంగా నిలిచారని ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వారి పాత్ర మరువలేనిది అన్నారు. కార్యదర్శులు అంకితభావంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మాజీ ఉమ్మడి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకమైందని కార్యదర్శులు అధికారులు ప్రజాప్రతినిధులు ఇక అభిప్రాయంతోనే అభివృద్ధి ముందుకు సాగుతుందని అన్నారు. అధికారులు ప్రజల సమస్యలు వచ్చినప్పుడు పారదర్శకంగా పరిష్కారం చేసినప్పుడే వారికి గుర్తింపు దక్కుతుం దన్నారు. ఎంపీడీవో దివ్యదర్శన రావు మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి చేసేందుకు రాజకీయాలకు పార్టీలకతీతంగా కృషి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని విధి నిర్వహణలో ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన కార్యదర్శులను వివిధ శాఖల అధికారులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు ,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు వీరఘోని సుజాత రమేష్ గౌడ్ ,ఫయాజ్ అలీ ,సతీష్ ,సుద్దాల సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి అధ్యక్షులు యాదవ్ ,సాదిక్ పాషా తో పాటు మండలంలోని మాజీ సర్పంచులు ,ఎంపిటిసిలు బదిలీపై వెళ్లిన కార్యదర్శులు గొల్లపల్లి మాజీ సర్పంచ్ బండారి రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# టేకుర్తి ఆదర్శ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి

## నిరసన తెలిపిన ఉపాధ్యాయులు

**జమ్మికుంట, ఆగస్టు 14 ( జనం సాక్షి)**ఇల్లందకుంట మండలంలో గల టేకుర్తి ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తాము గత 11 ఏళ్లుగా ఒకే పాఠశాలలో పనిచేస్తున్నామని తమకు ఇప్పటివరకు బదిలీలు గాని ప్రమోషన్లు గాని ఇవ్వలేదని వారు వాపోయారు. బదిలీల తోపాటు 010 ద్వారా వేతనాలు చెల్లించడం ప్రమోషన్లు ఇవ్వడం కారుణ్య నియామకాలు చేపట్టడం తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అన్వర్ పాషా, కే.రవి, తిరుపతిరెడ్డి సూర్య భగవాన్ భాగ్యలక్ష్మి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# లక్షలమంది సమరయోధులు దేశమే ఊపిరిగా తపించారు

**వారి త్యాగఫలితమే మనకు ఈ ఫలాలు**
**విభజన రాజకీయాలకు పాల్పడుతున్న బానిసలు**
**ఏబివిపి ఆద్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ**



సుల్తానాబాద్,ఆగస్టు 14(జనంసాక్షి) : లక్షలాదిమంది స్వాతంత్ర్య సమర యోధులు చివరి శ్వాస వరకు దేశం పట్ల ప్రేమతత్వంతోనే జ్వలించారని, వారి త్యాగ ఫలితమే నేడు దేశప్రజలు అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణా ప్రాంత సంఘటన మంత్రి తోట లవణ్ కుమార్ అన్నారు. 78వ స్వాత్రంత్ర వేడుకలను పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో 6వందలమంది విద్యార్థుల తో భారీ తిరంగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా లవన్ కుమార్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల నుంచి ఆధునిక భారత నిర్మాతల వరకు ప్రేమభావన మాత్రమే దేశభక్తికి నిర్వచనమని తెలిపారు. న్యాయకాంక్షను వ్యక్తీకరించే ప్రేమభావంతోనే బంకించంద్ చటోపాధ్యాయ సుజలాం సుఫలాం అంటూ ఈనేల గురించి పుస్తకాలలో పొందుపరిచారన్నారు. జయహే జయహే అంటూ రవీంద్రనాథ్ ఠాగూర్ చేసిన దేశాలాపన, మహమ్మద్ ఇక్బాల్ రాసిన సారే జహాసే అచ్చా దేశప్రేమకు విశ్వజనీన నిర్వచనం ఇచ్చారని గుర్తు చేశారు. మనిషి పట్ల ప్రేమ, నేలపై ప్రేమ, దేశమాతపై ప్రేమ, తమ స్వాతంత్ర్యముపై ప్రేమ సమరయోధుల జ్ఞాపకాలకు శాశ్వతత్వం కలిగించిందని అభిప్రాయపడ్డారు. ఏడు దశాబ్దాల స్వాతంత్ర్యం తర్వాత దేశంపట్ల ప్రేమ, దేశభక్తి తమ నిర్వచనం మార్చుకున్నాయేమోనని అనుమాన పడ్డ ఆయన వాటిస్థానంలో ద్వేషం, విభజనతత్వం రాజ్యమేలు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటీష్ బానిసత్వాన్ని పునికిపుచ్చుకున్న కొన్ని రాజకీయ పార్టీలు వారి స్వార్థంకోసం దేశ ప్రజల మధ్య విద్వేశం రగిలించేందుకు ప్రయత్నం చేస్తున్నాయని ఆందోళన చెందారు. జాతి మూలాలను పెకిలిస్తున్న ఉగ్రవాదంతో ఏ దేశమైనా కాంతివేగంతో తలపడాల్సిందేనని కానీ ప్రతీకారం కోసం ప్రతిజ్ఞ మాత్ర కారాదని సూచించారు. మానవత్వం కోసం పరితపిస్తున్నవారిని ద్వేషించడం మన భావజాలం ప్రతీకారం కాకూడదని లవన్ కుమార్ పేర్కొన్నారు. ప్రజలందరూ నా కన్నబిడ్డలే అనే ఆశోకుడి తత్వాన్ని జాతీయ చిహ్నంగా మార్చుకోవడం మంచిదన్నారు. అంతకుముందు జెండా ఊపి తిరంగా ర్యాలీని లవన్ కుమార్ ప్రారంభించారు. ఈ ర్యాలీలో విభాగ్ కన్వీనర్ అజయ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, సోషల్ మీడియా కోకన్వీనర్ శ్రీపతి సాయితేజ, కరీంనగర్ విభాగ్ హాస్టల్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ రిషి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, నాయకులు సందీప్, అభి, రాకేష్ వినయ్, సిద్ధార్థ, నితిన్, అన్వేష్, పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో న్యాయవాదుల దీక్షల విరమణ



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 14 (జనం సాక్షి):** సిరిసిల్లలో గత 13 రోజులుగా పోలీసుల జోక్యాన్ని నిరసిస్తూ చేపట్టిన సమ్మె బుధవారంతో ముగిసింది. గత 13 రోజులుగా సమ్మె చేపట్టినా పోలీస్ శాఖ స్పందించడం లేదని జిల్లా కోర్టు ముందు న్యాయవాదులు మంగళవారం నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు దోర్నాల సంజీవరెడ్డి మాట్లాడుతూ న్యాయస్థాన ఉత్తర్వులలో జిల్లా పోలీసుల జోక్యాన్ని నిరసిస్తూ సిరిసిల్ల వేములవాడ బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో గత 13 రోజులుగా సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. సివిల్ కేసులలో పోలీసుల జోక్యాన్ని నిరసిస్తూ గత 2 రోజులుగా కోర్టు విధులు బహిష్కరించి రిలే నిరాహార దీక్షలు చేపట్టామన్నారు. దీంతో బుధవారం సాయంత్రం జిల్లా న్యాయమూర్తి ప్రేమలత ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి మురళీకృష్ణ ,ఆధ్వర్యంలో న్యాయవాదులతో కోర్టు ఆవరణలో చర్చలు జరిపినట్లు వివరించారు. న్యాయవాదులు పెట్టిన డిమాండ్లను పోలీస్ శాఖ అంగీకరించడంతో, దీక్షలు విరమణ చేసినట్లు తెలిపారు. న్యాయవాదులు సోమవారం నుండి యధావిధిగా కోర్టు విధులకు హాజరవుతారని పేర్కొన్నారు. న్యాయవాదుల దీక్ష సివిల్ రైట్స్ పై విజయమే అని అన్నారు. కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి రజినీకాంత్, రవీందర్రావు, వసంతం, గోవింద్ భాస్కర్, మోహన్ కుమార్, ప్రసాద్ గౌడ్, తిరుపతి, జూనియర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# గ్రామీణ మహిళలు ఆర్థిక ఎదుగాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ముత్తారం (జనంసాక్షి)** ముత్తారం మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి కలెక్టర్ కొయా హర్ష మైదంబండ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో విద్యాబోధనను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రహరీ గోడ మరమ్మత్తులకు అవసరమైన అంచనాలను రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా శ్రీ రాజమాత గ్రామ సంఘం ఆర్థిక అన్నారు.జిల్లాలో 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అందిస్తున్నామని, మహిళా సంఘాలచే మీసేవ కేంద్రాలు ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద లక్షా 90 వేల రుణం తో ముత్తారంలో మిల్క్ పార్లర్ ఏర్పాటు చేశామని, దీనినే సమర్ధవంతంగా నిర్వహించుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలవాలని అయన సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థిక స్వలంబ సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం ముత్తారం మండలంలో ఆడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఇటీవలే ప్రారంభించిన ఇసుక రీచ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి బి కిరణ్ ,పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.వరలక్ష్మీ, ఎడిఎం డి .పద్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహాయంతో టీ షర్ట్ ల పంపిణీ



**ముత్తారం (జనంసాక్షి)** ముత్తారం మండలములోని జెడ్పిహెచ్ఎస్ అడవి శ్రీరాంపూర్ పాఠశాలలో మంథని మండలం మండలంలోని గాజుల పల్లె గ్రామానికీ చెందిన దొమ్మటి రాజ య్య జ్ఞాపకార్థంగా అతని కుమారులు విద్యార్థులకు టీ షర్టును జిల్లా పాలన అధికారి కోయా శ్రీ హర్ష చేతుల మీద గా బుదవారం రోజున పంపిణీ. ఈ సందర్భంగా జిల్లా పాలన అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 100% శాతం 10/10 మార్కులు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం దాతలు మాట్లాడుతూ మా నాన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏదో ఒక పాఠశాలకు తమ వంతు పాఠశాలలో ఉన్న అవసరాలలో భాగంగా చాతనైనంత మేరకు సహాయం చేయడానికి ప్రయత్నిస్తున్నాం, అందులో భాగంగానే అందరూ సమానంగా ఉండాలని ,ఒకే విధమైన యూనిఫామ్ కూడిన ఉండాలని ఉద్దేశంతోనే అడవి శ్రీరాంపూర్ పాఠశాల విద్యార్థులకు టీషర్ట్స్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఓదెలు, తాజా మాజీ ఎంపిటిసి దొడ్డ గీత రాణి బాలాజి,దాతలు దొమ్మటి రవి -రజిత దొమ్మటి వీరయ్య, బ్రజేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్,పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఘనంగా క్విటిండియా వారోత్సవాలు




**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ గాంధీ స్మారక నిధి-హైద్రాబాద్, నేషనల్ యూత్ ప్రాజెక్ట్ తెలంగాణ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా వారోత్సవాలను ఘనంగా 'గాంధీ విచార్-యూత్ లీడర్షిప్' పేరుతో పెద్దపల్లి, కరీంనగర్, హనంకొండ, వరంగల్, జిల్లాలో 8 ఆగష్టు నుండి 14 ఆగష్టు వరకు నిర్వహించారు. నేటి యువతకు గాంధేయ మార్గమే శరణ్యం, గాంధీ అహింస-శాంతి, మార్గాలలో యువత పయనించి, చెడు మార్గాలను విడనాడి, మంచి నాయకత్వ లక్షణాలతో సమాజ సేవకోసం ముందుకు రావాలని శిక్షణ ఇచ్చారు. నేడు నిస్వార్ధ నాయకులు కరువయ్యారని, ఎటు చూసిన స్వార్థం, ధనాపేక్షా, కుల, మత రాజకీయాలతో నేటి నాయకత్వం వున్నదని పేర్కొన్నారు.నాయకత్వం పక్కన పెట్టి నిజమైన యువత ముందుకు వచ్చి నాయకత్వం వహించి సమాజాన్ని ముందుకు, అభివృద్ధిలోకి తీసుకపోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధ్యక్షులు, సెక్రటరీలు పాల్గొన్నారు.బి.రాజేందర్, పర్శరాములు, జోషిక, సంతోష్, శంకర్, తిరుపతి, ట్రైనర్ గా యాదవురాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు ఆర్థిక సహాయం, కోదాటి రంగారావు సెక్రటరీ జి.సుబ్బారావు, అధ్యక్షులు తెలంగాణ గాంధీ స్మారక్ నిధి హైదరాబాద్ వారు అందజేశారు. 250 మంది యువత పాల్గొన్నారు,

# ఎస్టేట్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కుమారస్వామి

**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి ఆర్జీ-1 ఏరియాకు నూతన ఎస్టేట్ అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన డీజీఎం ఆర్.కుమార స్వామిని ఎస్టేట్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చెం అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్టేట్ మేనేజర్ సాంబశివరావు, జూనియర్ అసిస్టెంట్ అనిత, సుమన్, రాజేందర్ ఉన్నారు.

# ఆర్జీ-1 జీఎం లలిత్కుమార్కు సన్మానం

**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి ఆర్జీ-1 ఏరియాకు నూతన జీఎంగా పదవీబాధ్యతలు చేపట్టిన డి.లలిత్కుమార్ను రామగుండం ఏరియా-1 (డబ్ల్యుపీఎస్-జీఏ) స్పోర్ట్స్ అధ్వర్యంలో శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ కో-ఆర్డినేటర్, పర్సనల్ మేనేజర్ కిరణ్బాబు, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, స్పోర్ట్స్ సూపర్వైజర్ రమేష్, శ్రావణ్కుమార్, వీరారెడ్డి, సంతోష్ రెడ్డి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# బాబు మియా కుటుంబాన్ని పరామర్శించిన కొండూరి రవీందర్ రావు



**ముస్తాబాద్ ఆగస్టు 14 (జనం సాక్షి)**ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా గారి తండ్రి బాబుమియా చనిపోవడం సమాచారం తెలవడంతో .ముస్తాబాద్ లోని సర్వర్ పాషా గారి కుటుంబాన్ని నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు .బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట అగన్న పరామర్శించారు.బాబు మియా గారి ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి తన సంతాపం తెలిపారు.వారితో పాటు మాజీ సెస్ డైరెక్టర్ కోమ్ము బాలయ్య , కేటీఆర్ పిఏ గణరాజు మాజీ సర్పంచ్ మాట్ల మధు,ముస్తాబాద్ మాజీ సర్పంచ్ గాండ్ల సుమతీ, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సగౌడ్, గూడూరి భరత్, అన్వర్,కోడె శ్రీనివాస్ శీలం స్వామి, యాదగిరి ఉన్నారు

## శీను బాబు పిఏ దాడి మురళి కుటుంబాన్ని పరామర్శించిన డి సి సి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య

**పెద్దపల్లి,ఆగస్టు 14(జనంసాక్షి) :** కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన సింగరేణి విశ్రాంత కార్మికుడు దాడి పోచాలు యాదవ్ (83) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుమారుడు దాడి మురళి మంత్రి సోదరుడు దుద్దిల్ల శీను బాబు (పి ఏ) కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్దపల్లి జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి , కేశోరాం ఫ్యాక్టరీ కాంట్రాక్టు కార్మికుల సంఘం మాజీ చైర్మన్ సూర సమ్మయ్య , ఆయనతోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## హర్ ఘర్ తీరంగ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాలు పంపిణీ చేసిన. బిజెపి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్



పెద్దపల్లి,ఆగస్టు 14(జనంసాక్షి) : జూలపల్లి మండల కేంద్రం లో జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం హర్ ఘర్ తీరంగ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ ఆధ్వర్యంలో విద్యార్థుల కు జాతీయ జెండా పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి ప్రాణాలర్పించి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులను స్మరించుకుంటూ దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.అలాగే తల్లి తండ్రులు మీపై పెట్టుకున్న ఆశలు మమ్ము చేయకుండా కష్టపడి చదివి జీవితంలో స్థిరపడాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బొజ్జ సంపత్ ,గణవేని అజయ్ ,మారం ఐలయ్య ,మల్లెత్తుల సంతోష్ ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## అఖిల గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి,ఆగస్టు 14(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం రోజున అఖిల గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరై కార్యాలయాన్ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అఖిల గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాందిశీకుల సమస్యల పరిష్కారానికి కృషి

### అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



పెద్దపల్లి,ఆగస్టు 14(జనంసాక్షి) : బర్మా , శ్రీలంక కాందిశీకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో బర్మా , శ్రీలంక కాందిశీకుల సమస్యల పరిష్కారం పై రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ ఇందులో గత 30 సంవత్సరముల నుండి అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు, వీవింగ్ మిల్లు మూత పడ్డాక వారి యొక్క సమస్యలు, వారికి రావాల్సిన బకాయిల గురించి చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఆర్. డి. ఓ. పెద్దపల్లి గంగయ్య , తహసీల్దార్ అంతర్గాం రమేష్, సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కరీంనగర్ ఎస్ చరణ్, డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్ , సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ ఎస్.చరణ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ హేమలత, చేనేత జోలి శాఖ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ , ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ తానయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సఖి సెంటర్ ద్వారా మహిళలకు పలు రకాల సేవలు




సుల్తానాబాద్, ఆగస్టు 14(జనంసాక్షి) : సఖి సెంటర్ ద్వారా మహిళలకు పలు రకాల సేవలు అందిస్తున్నట్లు సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ధారవేణి స్వప్న, తెలిపారు. బుధవారం మండలంలో నీ ఏస్ హెచ్ జి మండల సమాఖ్య వీ ఓ సమావేశం సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ,జెండర్ ఈక్వాలిటీ, సైబర్ క్రైమ్, గృహహింస వరకట్న వేధింపులు, పనిచేసే చోట వేధింపుల గురించి, వివరించడం జరిగింది. అలాగే సఖి సెంటర్ అందించే ఐదు రకాల సేవలను గురించి, హెల్ప్ లైన్ నెంబర్లు 100,181, 1098,112,1930,14567 లను వివరించారు సఖి కేంద్రం యొక్క లీగల్ కౌన్సిలర్ గుఱాల సుమతీ మహిళా హక్కుల చట్టాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్ , వివోలు,సి ఎ లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ముత్తారం,పెద్దపల్లి,ఆగస్టు 14(జనంసాక్షి) : ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు.ముత్తారం మండలంలోని మైదం బండ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శిం చారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో విద్యాబోధనను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రహారీ గోడ మరమ్మత్తులకు అవసరమైన అంచనాలను రూపొందించి ప్రతిపాద నలు సమర్పించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు కలెక్టర్ టీ షర్ట్ లు అందజేశారు.ముత్తారం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద శ్రీ రాజమాత గ్రామ సంఘం ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన శ్రీయాన్ మిల్క్ పార్లర్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా రుణాలు అందజేసి వారి వ్యాపార యూనిట్ల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.జిల్లాలో 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నామని, మహిళా సంఘాలచే మీసేవ కేంద్రాలు ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద లక్షా 90 వేల రుణం తో ముత్తారంలో మిల్క్ పార్లర్ ఏర్పాటు చేశామని, దీనినే సమర్థవంతంగా నిర్వహించుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలవాలని అయన సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను వినియోగిం చుకుంటూ మహిళలు ఆర్థిక స్వలంబ సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం ముత్తారం మండలంలో ఖమ్మంపల్లి గ్రామంలో ఇటీవలే ప్రారంభించిన ఇసుక రీచ్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి బి కిరణ్ ,పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.వరలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కవచం వినియోగించాలి

### జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి

**పెద్దపల్లి,ఆగస్టు 14(జనంసాక్షి) :** జిల్లాలోని కల్లుగీత కార్మికులు ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కవచాన్ని వినియోగించాలని జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి అన్నారు.బుధవారం జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి పెద్దపెల్లి మండలంలోని పెద్ద కాలువల గ్రామంలో గీత కార్మికులకు , గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కవచం వినియోగం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి.అనిల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్. మహిపాల్ రెడ్డిలి మాట్లాడుతూ, రాక్ మౌంటెన్ నిష్ణాతులైన శిక్షకుల ద్వారా కలుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని , దీని వినియోగం విధానం మెలుకువులను నేర్పించడం జరుగుతుందని అన్నారు.గీత కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు బారిన పడకుండా వారి వృత్తిని కొనసాగించేందుకు అవగాహన కల్పిస్తున్నామని, కాటమయ్య రక్షణ కవచం సురక్షిత పరికరం అని, దీని వల్ల చెట్టు ఎక్కే వారికి ప్రమాదం తగ్గుతుందని, సురక్షితమైన పని వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ రోజు మొత్తం 35 మంది గీత కార్మికులకు శిక్షణ అందించామని, ఇందులో పాల్గొనేందుకు ఆసక్తి చూపించిన గీత కార్మికులకు అధికారులకు ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎక్సైజ్ సీఐ ఎం. శిరీష, ఎస్ఐ లు జీవన్ రెడ్డి, పావని కానిస్టేబుల్ లు సంతోష్, కార్తీక్, కృష్ణ, వనిత ,దిలీప్ పెద్దపల్లి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**సుల్తానాబాద్,ఆగస్టు 14(జనంసాక్షి) :** గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎస్సై శ్రావణ్ కుమార్ వివరాల మేరకు బుధవారం స్థానిక చెరువు రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పెద్దపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బద్దిపడిగే సంజీవరెడ్డి అనే వ్యక్తి తన సొంత హెచ్ఎఫ్ డీలక్స్ వాహనంపై వెళ్తుండగా వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ శ్రావణ్ కుమార్ వాహనం ఆపి తనిఖీ చేయగా వాహనంలో ఏముందని అడగగా సంజీవరెడ్డి గంజాయి ఉందని స్పష్టం చేయడంతో వాహనం లో ఉన్న గంజాయిని తీసి చూడగా అందులో నాలుగు కేజీల గంజాయి ఉన్నట్లు తేలడంతో నిందితున్ని స్థానిక పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు సేకరించగా నిందితుడు సంజీవరెడ్డి తాను ఎలాంటి కష్టం లేకుండా ఈజీమని సంపాదించాలని మా బావ రాజారామును అడగగా తాను చెప్పిన పని చేస్తే డబ్బులు వస్తాయి అనడంతో గంజాయి రవాణాకు పూనుకున్నాడని ఎస్ఐ శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. నాలుగు కేజీల గంజాయి తో పాటు వాహనం సీజ్ చేసినట్లు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తు నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. కాగా గంజాయి కి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ శ్రావణ్ కుమార్ హెచ్చరించారు.

# బొగ్గుగనుల ఓపెన్ టెండర్లు వ్యతిరేకిస్తూ

## ఆర్‌జీ-1 జీఎం కార్యాలయం ముందు కార్మిక సంఘాల ఐక్యవేదిక ధర్నా

## తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టయ్య



**గోదావరిఖని, జనంసాక్షి :**తెలంగాణ రాష్ట్రానికి సింగరేణి పరిశ్రమ గుండెకా యగా చెప్పుకుంటున్న బొగ్గుగనులను వేలంపాటలో పెట్టి కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర గట్టయ్య అన్నారు.కార్మిక సంఘాలు సింగరేణి పరిశ్రమను రక్షించుకోవడానికి కార్మిక సంఘాలు ఒక వేదికగా ఏర్పడి సింగరేణి వ్యాప్తంగా జీఎం ఆఫీస్‌ల ముందు ధర్నాలు చేసి ఓపెన్ టెండర్లను రద్దు చేయాలన్నారు.జీఎంలకు వినతి పత్రాలు ఇస్తూ సింగరేణి రక్షించుకోవడానికి కార్మిక సంఘాలన్నీ ఒకతాటిపైకి వచ్చాయన్నారు.కేంద్ర ప్రభుత్వంలోని నరేంద్ర మోడీకి వినతిపత్రాలను సింగరేణి సంస్థ నుండి చేరవేయాలని జీఎంలకు తెలిపామన్నారు.అందులో భాగంగానే హైదరాబాద్ వేదికగా ఏర్పడ్డ డిక్లరేషన్‌లో భాగంగా సింగరేణి వాప్త టెండర్లను రద్దు చేయాలని జీఎంలకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని గట్టయ్య తెలిపారు. ధర్నాలు కార్మిక సంఘాల ఐక్యవేదికగా చేస్తున్నామన్నారు.సింగరేణిలో 130 సంవత్సరాల చరిత్రలో ఎన్నడు లేని విధంగా మూడుసార్లు ప్రధానమంత్రిగా ఎన్నుకోబడ్డ నరేంద్ర మోడీ సూచనలతో నేడు సింగరేణి ప్రైవేట్ రంగ సంస్థగా మార్చుటకు కార్పొరేట్ శక్తులు బహుళ జాతి సంస్థలతో.చేతులు కలిపారన్నారు.తెలంగాణను బొందల గడ్డలుగా మార్చుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయన్నారు.సింగరేణి కొంగు బంగారం అని చెప్పిన ఐఎన్‌టిసి నాయకులు ఓపెన్ టెండర్లను ఆహ్వానించడం చూస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాల్సిన బాధ్యత ఐఎన్‌టియుసిపై ఉందన్నారు.కానీ ఉత్తర తెలంగాణతో సంబంధంలేని జనక్‌ప్రసాద్ ఇక్కడి ప్రాంతం వారు కాకపోవడమే దీనికి నిదర్శనమన్నారు.అందుకే ఓపెన్ టెండర్లను రద్దు చేయాలని చెప్పడం లేదన్నారు. గుర్తింపు కార్మిక సంఘం వాసిరెడ్డి సీతారామయ్య కూడా ఈ ప్రాంత నివాసి కాకపోవడం దీనికి నిదర్శనమన్నారు.సింగరేణిలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఓపెన్ కాస్టులను రద్దు చేస్తామని, నూతన భూగర్భ గనులు ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలకు ఉద్యోగాలు ఇస్తామని, ఉత్తర తెలంగాణ ప్రజల సింగరేణి కార్మికుల కుటుంబాలకు భరోసా ఇచ్చి గద్దెనెక్కిన మాజీ ముఖ్యమంత్రి కేసు చంద్రశేఖరరావు పది సంవత్సరాలలో కొత్త భూగర్భ గని ఒక్కటి కూడా గుర్తించకపోవడం సింగరేణి కార్మికులను వంచన చేసిందన్నారు.కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ హెచ్ఎంఎస్ అధ్యక్షులు రియాజ్ హైమద్, ఐఎఫ్‌టియు నుంచి నరేష్, రాజేందర్, ఏఐఎఫ్‌టియు నుంచి రాములు, టిఎన్ టియుసి ఏడుకొండలు ఈ ధర్నాలో పాల్గొన్నారు.తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం మిట్టపల్లి కుమారస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరటీ రాజన్న, దేవి సత్యం, మీర్జా ఫయాజ్‌బేగ్, రాయపోషం తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించిన వొడితెల ప్రణవ్



**జమ్మికుంట, ఆగస్టు 14 (జనం సాక్షి)**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బుధవారం జమ్మికుంట పట్టణంలోని 8వ వార్డు మారుతీ నగర్ కాలనీలో గల సాయి మానసిక వికలాంగుల పాఠశాలను ఆయన సందర్శించారు.పాఠశాలలోనూతనంగా నిర్మించినటువంటివంటగదిని,పాఠశాలలో మరమ్మత్తు చేసిన ఇతర వాటిని ఆయన ప్రారంభించారు.అనంతరం విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.గురువారం ప్రణవ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఈరోజే మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేయడం పట్ల ప్రణవ్ బాబు ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు.ఇలాంటి పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి వారికి కావలసిన సహాయాన్ని అందేలా చూస్తానని తెలిపారు.అంతేకాకుండా ఇలాంటి పాఠశాలను నిర్వహిస్తున్నటువంటి బుచ్చి రాములు పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ పాఠశాలకు ఉచితంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్న దాతను కొనియాడారు.హుజురాబాద్ నియోజకవర్గంలోని దివ్యాంగుల పాఠశాలల పట్ల ప్రతి నెల వారికి సమయానికి జీత భత్యాలు అందేలా చూస్థానని అన్నారు.గతంలో మాజీ ఎంపీ స్వర్గీయ రాజేశ్వర్ రావు ఈ పాఠశాల కోసం ప్రభుత్వంతో మాట్లాడి మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించారని,పాఠశాల నిర్మాణం కోసం కృషి చేశారని వొడితల కుటుంబం అంటే మంచితనానికి మారుపేరని పాఠశాల నిర్వాహకులు కొనియాడారు. మాజీ రాజ్య సభ్యులు స్వర్గీయ వొడితల రాజేశ్వర్ రావు మన మధ్య లేకపోయినా ఆయన మనువడు రాజకీయ వారసుడిగా ప్రణవ్ బాబు ను ఆయనలో చూసుకుంటున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు బుచ్చి రాములు, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ ఓటింగ్ ప్రక్రియ



**ఆర్మూర్, ఆగస్ట్ 13 ( జనం సాక్షి):**పట్టణంలోని కాంతి హై స్కూల్ లో స్కూల్ ఎలక్షన్స్ నిర్వహించారు.ఓటింగ్ పద్ధతి ద్వారా హెడ్ బాయ్, హెడ్ గర్ల్ స్కూల్ కెప్టెన్, కల్చరల్ ఇంఛార్జి వంటి పదవులకు పిల్లలను ఎన్నుకున్నారు.మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఓటు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి గారు మాట్లాడుతూ “రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాధాన్యతను, ఓటుకి ఉన్న బలాన్ని, ఓటు వేసే వారికి ఉండే బాధ్యతని పిల్లలకు తొలినాళ్లలోనే పరిచయం చేసే విధంగా ఈ ఎన్నికలను నిర్వహించామని, అలాగే ఈ ఎన్నికల ద్వారా పాఠశాల యొక్క బాధ్యులుగా పిల్లలను నియమించడం ద్వారా వారిలో నాయకత్వ లక్షణాలను చిన్నప్పటి నుంచి పెంపొందించి వారికి క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లం సాల్వింగ్ లో నైపుణ్యాన్ని పెంపొందించుకునేలా కార్యక్రమం తోడ్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిల్లలందరూ పాల్గొని 100% ఓటింగ్ తో ఎన్నికలను విజయవంతం చేశారు

## జాతీయ జెండా..లేఖను అందించిన తపాలా సిబ్బంది

**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ క్యాంప్ ఆఫీస్‌లో జాతీయ జెండా..లేఖను బుధవారం అందజేసిన తపాలా సిబ్బంది.హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ క్యాంప్ ఆఫీస్‌కు వెళ్లి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ గోదావరిఖని శ్రీనాథ్ రెడ్డి, గోదావరిఖని పోస్టుమాస్టర్ వేణుగోపాల్,ఇతర తపాలా సిబ్బంది కలిసి జాతీయ జెండాను అందించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఉత్తరాన్ని బట్వాడా చేశారు.

## సీసీ కెమెరాల బిగింపు కోసం ఆర్థిక సహాయం అందజేసిన వ్యాపారస్తులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణంలో ఉన్న సిరిసిల్ల రోడ్డుకు సంబంధించి సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో గత 15 రోజుల కిందట సిరిసిల్ల రోడ్డు లో ఉన్నటువంటి వర్తక, వాణిజ్య, వ్యాపార సముదా యాల యజమానులతో సమావేశం ఏర్పాటు చేయగా, వారందరూ కూడా సానుకూలంగా స్పందించి కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో తమ వంతు సహాయం చేస్తామని మాట ఇచ్చి, ఆ ప్రకారంగా ఈరోజు మొదటి విడతగా రెండు లక్షల రూపాయలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిసిటివి కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కామారెడ్డి పట్టణ పోలీస్ తరపున పేరుపేరున అభినందనలు తెలియజేయడం జరిగింది. అంతేకాక ఇంకా కొంతమంది దాతలు కూడా దీనికి సహకరించడానికి ముందుకు రావాలని, ఎక్కువ కెమెరాలు ఫిక్స్ చేయడానికి సహకరించాలని, తద్వారా కామారెడ్డి పట్టణం నేర రహిత పట్టణముగా మార్చడానికి అవకాశం ఉంటుందని ఈ సీసీటీవీ కెమెరా లను రానున్న వారం పది రోజులలో ప్రారంభించడం జరుగుతుందని పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)**హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా రాజంపేట మండల శాఖ ఆధ్వర్యంలో రాజంపేట మండల కేంద్రంలో తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ జైన్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రతి ఇంటి మీద జండా ఎగరవేయాలనే భారత ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు కామారెడ్డి నియోజక వర్గ శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో గత వారం రోజులుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ జండా వందనము కార్యక్రమంలో పాల్గొని దేశభక్తి ని చాటాలన్నారు.

## 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)**రక్తదానానికి యువత ముందుకు రావాలని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కోరారు.78వ భారత జాతీయ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయాలని మంచి సంకల్పంతో ఆగస్టు 15వ తేదీన ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర ఉద్యమానికి ఏ దేశానికి లేనటువంటి ప్రత్యేకత ఉన్నదని లక్షలాదిమంది ప్రాణ త్యాగాల ఫలితంగా ఈ దేశానికి స్వతంత్రం రావడం జరిగిందని ఈ దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని రక్తదాతలు ప్రాణదాతలు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందించడం జరుగుతుందని తెలియజేశారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006,8897349872 నెంబర్లకు తెలియజేయాలన్నారు.ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్, ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్, డాక్టర్ పుట్ల అనిల్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,రమణ లు పాల్గొన్నారు.

